గాంధీ ఆశయాలు ఆదర్శనీయం

– ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు ఆదర్శనీయమని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు సంయుక్తంగా పేర్కొన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 135కోట్ల మంది జనాభా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవనం సాగిస్తున్నామంటే మహాత్మాగాంధీ సాగించిన పోరాట పుణ్యమన్నారు. దేశ స్వాతంత్య్రం కోసం ఆయన శాంతియుత మార్గంలో అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. గాంధీజీ ఆశయాల సాధనకు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషి చేశారని, ప్రస్తుతం ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేసి చూపుతున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షా 35వేల మందికి పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించి, కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా పేదలకు అందించడం జరుగుతోందన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో...

కడప నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, కమిషనర్ ఎస్ఎస్ ప్రవీణ్‌చంద్‌లు ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుటలో భాగంగా ఈనెల 1వ తేదీ గివ్ అవే ప్లాస్టిక్ దినోత్సవాన్ని పాటించి, మురికి స్థలాలను అందంగా, వినూత్నంగా తయారు చేయడంలో పోటీలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్నవారికి లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం క్లీన్ కడప పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేటర్లు పాకా సురేష్, షఫీ, కె బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మునికి ఘన నివాళి

వైవీయూ/ఏఎఫ్‌యూ: కడప నగరంలోని పలు విద్యాసంస్థల్లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో గాంధీజీ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రవీంద్రనాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిలు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఎన్‌సీసీ అధికారి డాక్టర్ ఆర్. నీలయ్య ఆధ్వర్యంలో ఎన్‌సీసీ కేడెట్స్ కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు.

డా. వైఎస్సార్ ఏఎఫ్‌యూలో..

కడప నగరంలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్‌కుమార్ రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డా. ఇ.సి. సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

స్టెప్ ఆధ్వర్యంలో..

కడప నగరంలోని ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాలలో స్టెప్, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్టెప్ సీఈఓ సి. సాయిగ్రేస్ ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. వీరసుదర్శన్‌రెడ్డి, మానవత స్వచ్ఛంద సేవాసంస్థ కడప నగర అధ్యక్షుడు పి. సుబ్బరాయుడు, జానుమద్ది విజయభాస్కర్, ఐఆర్‌సీఎస్ స్పెషల్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, డీఎంఅండ్‌హెచ్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. భాస్కర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీనియర్ మేనేజర్ పి.వి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కడప కార్పొరేషన్ : మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు

స్ఫూర్తినిచ్చే నాయకుడు గాంధీజీ

కడప కల్చరల్ : స్థానిక వైవీ స్ట్రీట్ వద్దగల ఒకటవ గాంధీబొమ్మకు బీసీ సంక్షేమశాఖ అధికారి వల్లూరు బ్రహ్మయ్య, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి, భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్), లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రతినిధులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంస్థ కార్యాలయం వద్ద 300 మంది పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇంటాక్ జిల్లా కన్వీనర్ కె.చిన్నపరెడ్డి, లయన్స్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన్ రాజు, లయన్స్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– ఆశారేఖ ఫౌండేషన్ చైర్మన్ నెమలిదిన్నె నాగవేణి సంస్థ ఆధ్వర్యంలో బాల వికాస్ హైస్కూలు ఎన్‌సీసీ క్యాడెట్లు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. రెండవ గాంధీ బొమ్మ వద్ద నుంచి వన్‌టౌన్ వద్దగల గాంధీజీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. భారీ జాతీయ పతాకంతో సాగిన ర్యాలీ ఆకట్టుకుంది.

గాంధీజీ మార్గం అనుసరణీయం

ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆరీఫ్ ఖాన్, మగ్బూల్‌బాషా సోమవారం కడప నగరంలోని రెండవ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆప్ కీ అవాజ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ క్లబ్‌లో..

కడప ఆఫీసర్స్ క్లబ్‌లో గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. దివంగత ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి కూడా ఈరోజే కావడంతో గాంధీతోపాటు ఆయన చిత్రపటానికి కూడా పూలమాల వేసి నివాళులర్పించారు. క్లబ్ కోశాధికారి జీవీ భద్రయ్య, విశ్రాంత ఇంజనీరు కృష్ణమూర్తి, బ్రౌన్ గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

డీఈఓ కార్యాలయంలో..

కడప ఎడ్యుకేషన్: డీఈఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాఘవరెడ్డి ఏడీ మునీర్‌ఖాన్, సూపరింటెండెంట్ బాదుల్లా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

– కడప ఎస్టీయూ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

– ఆర్‌ఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాయత్రి కళాశాలలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి , నాయకులు పాల్గొన్నారు.

కడప అగ్రికల్చర్: డీసీసీ బ్యాంకు సీఈఓ కందుల రాజేంద్రకుమార్ సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని కడప జీఆర్‌ఆర్ స్ట్రీట్ దగ్గర ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి ఓఎస్‌డి గుర్రప్పతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

కడప కోటిరెడ్డిసర్కిల్ : గాంధీ మార్గం ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి బత్తల పవన్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన విజయ్ తెలిపారు. సోమవారం గాంధీజీ జయంతిని పురస్కరించుకుని నగర శివార్లలోని రిమ్స్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం ఆదర్శప్రాయం

– ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

కడప ఎడ్యుకేషన్: మహాత్మాగాంధీ ఆశయాలను నేటి యువత ఆదర్శప్రాయంగా తీసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. కడప ఐటీఐ సర్కిల్‌లోని గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాంధీపార్కు ఎదురుగా గాంధీ జయంతి సందర్భంగా పెద్దచెప్పలి హైస్కూల్ సైన్సు ఉపాధ్యాయుడు శ్రీనివాసులరెడ్డి జన విజ్ఞాన వేదిక, సైన్సు క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ జీవిత ఘట్టాలకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన ప్రారంభించారు. జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ హేమలత, జేవీవీ నేతలు డాక్టర్ ఓబుల్‌రెడ్డి, శివరాంరెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కడప ఎడ్యుకేషన్: గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి తదితరులు



కడప ఎడ్యుకేషన్: గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న డీఈఓ రాఘవరెడ్డి



వైవీయూ: వైఎస్సార్ ఏఎఫ్‌యూలో మహాత్మునికి నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ సురేంద్రనాథ్‌రెడ్డి



వైవీయూ: ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాలలో రక్తదాన కార్యక్రమం



కడప కల్చరల్ : గాంధీజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఇంటాక్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు



కడప కల్చరల్ : గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జానమద్ది విజయభాస్కర్, కృష్ణమూర్తి

మహిళా కారాగారంలో..



కడప అర్బన్: మాట్లాడుతున్న నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి దీనబాబు

కడప అర్బన్: గాంధీ జయంతిని పురస్కరించుకుని కడప నగర శివార్లలోని ప్రత్యేక మహిళా కారాగారంలో సోమవారం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. దీనబాబు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఖైదీల సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నామని అన్నారు. సహనం, సత్యం అనే మార్గాన్ని అనుసరిస్తే కష్టతరమైన పోరాటాల్లో విజయం సాధించవచ్చని నిరూపించిన వ్యక్తి మహాత్మాగాంధీజీ అన్నారు. అనంతరం మానసిక వ్యాధిగ్రస్తులైన ఖైదీలతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి ఎం. ప్రదీప్‌కుమార్, కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్లు, జైలు అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ..

కడప కార్పొరేషన్: మహాత్మాగాంధీ జయంతిని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పార్టీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా, జెడ్పీ చైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్య్రం తీసుకురావడానికి గాంధీ అహింస, సత్యాగ్రహాలను ఆయుధంగా చేసుకున్నారని తెలిపారు. గాంధీజీ అడుగుజాడల్లో నేటి సమాజం నడవాల్సిన అవసరముందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్లముందు సాకారం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుబ్బారెడ్డి, వేర్‌హౌస్ కార్పొరేషన్ చైర్మెన్ కరిముల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు వేణుగోపాల్ నాయక్ పాల్గొన్నారు.



కడప కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న పార్టీ నేతలు

ఫొటోగ్రఫీలో వైఎస్సార్ ఏఎఫ్‌యూ విద్యార్థుల సత్తా



బహుమతులు అందుకున్న విద్యార్థులు

ఏఎఫ్‌యూ : మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని కడప నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ కాంటెస్ట్‌లో డా. వైఎస్సార్ ఏఎఫ్‌యూ విద్యార్థులు సత్తాచాటారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ పోటీల్లో కడప నగరంలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఫొటోగ్రఫీ విద్యార్థులు వరుసగా మూడు బహుమతులు సాధించారు. వీరికి ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్‌బాషా, కడప నగర మేయర్ కె. సురేష్‌బాబు, కమిషనర్ జి. సూర్యసాయిప్రవీణ్‌చంద్‌లు ప్రైజ్‌మనీ, సర్టిఫికెట్లు అందజేశారు. కడప నగరపాలక సంస్థ పరిధిలోని స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగంగా ఫొటోలు తీసిన ఏఎఫ్‌యూ విద్యార్థులు సాయి ప్రథమస్థానంలో నిలిచి రూ.10 వేలు, రెండోస్థానంలో దామోదర్ రూ. 5 వేలు, మూడో స్థానంలో అలీ రూ.2500 చొప్పున నగదు బహుమతి, సర్టిఫికెట్లు అందుకున్నారు.

చైతన్య విద్యార్థి ప్రతిభ



విద్యార్థి సాయి సాత్విక్‌కు బహుమతిని ప్రదానం చేస్తున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాష

కడప ఎడ్యుకేషన్: కడప నగరపాలక సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల స్థాయి పెయింటింగ్ కాంపిటీషన్‌లో కడప శ్రీ చైతన్య పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పాములూరి సాయి సాత్విక్ ప్రథమ బహుమతిని సాధించారు. ఈ బహుమతిని డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, నగర మేయర్ సురేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌చంద్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఇందుకు విద్యార్థి తల్లిదండ్రులు బాలరాజు, ఇందిరావతిలు హర్షం వ్యక్తం చేశారు.

ఇద్దరు అరెస్ట్

కడప అర్బన్: కడప రవీంద్రనగర్‌కు చెందిన కానాల హుసేన్‌బాషా, మరాఠీవీధికి చెందిన సయ్యద్ సాదక్‌వలీలు సోమవారం బిల్టప్ సర్కిల్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయించారు. ఈ మేరకు సమాచారం రావడంతో ఎస్‌ఐ రామకృష్ణ తమ సిబ్బందితో వెళ్లి వారిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 32 క్వార్టర్ బాటిళ్ల మద్యంను సీజ్ చేశారు.

నేడు ఎమ్మెల్యే రాక

కమలాపురం: ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మంగళవారం కమలాపురం పట్టణంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి రానున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 ఎస్ఎస్‌సీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు వర్కాస్ ఆటో మొబైల్ షోరూం యాజమాన్యం బహుమతులు ప్రదానం చేస్తోంది. ఈ బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించనున్నారు. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగే మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశానికి హాజరవుతారని ఆయన తెలిపారు. మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులందరూ హాజరై కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

కమలాపురం: కమలాపురం పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహి ంచనున్నారు. ఈ విషయాన్ని కమలాపురం నగర కమిషనర్ రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయం-2 పరిధిలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

క్లుప్తంగా

ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫోటో, వీడియోగ్రఫీ, సెల్ ఫోన్ రిపేరింగ్, సర్వీసింగ్, సీసీటీవీ కెమెరా ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్‌లలో గ్రామీణ యువకులకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. 18-45 సంవత్సరాల మధ్య వయస్సుగల వారు అర్హులన్నారు. వివరాలకు 9440 905478, 99856 06866 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం

కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థలో పనిచేస్తూ మరణించిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున నష్ట పరిహారం అందించారు. సోమవారం గాంధీ జయంతి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, కమిషనర్ ప్రవీణ్‌చంద్ చేతుల మీదుగా వారికి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆప్కాస్‌లో పనిచేస్తూ చనిపోయిన కార్మిక కుటుంబాలకు జీవో నంబర్ 25 ప్రకారం ఈ నష్ట పరిహారం ఇచ్చామన్నారు.

నగరంలో శాకాహార ర్యాలీ

కడప కల్చరల్ : కడప పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం కడప నగరంలో శాకాహార ర్యాలీ నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు జీవీ శేషారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఊర్మిళాదేవి తదితరులు ఆర్టీసీ బస్టాండు నుంచి ర్యాలీని ప్రారంభించారు. ఎస్పీ బంగ్లా, కోటిరెడ్డిసర్కిల్, పాత బస్టాండు, వైవీ స్ట్రీట్, ఏడురోడ్ల మీదుగా ర్యాలీ చేపట్టారు.

బీజేపీని గద్దె దించుతాం

కడప వైఎస్సార్ సర్కిల్: బీజేపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దె దించుతామని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకుని నగరంలోని వన్‌టౌన్ సర్కిల్ లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత కోసం మరోమారు పోరాటానికి సమాయత్తం కావాలన్నారు. బీజేపీని గద్దె దించకపోతే గాంధీ విగ్రహ స్థానంలో గాడ్సే విగ్రహం పెట్టే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు, విద్యార్థినిలు

కడప వైఎస్సార్ సర్కిల్ / కడప ఎడ్యుకేషన్ : ఇంటర్ విద్యార్థి భవ్యశ్రీ మృతికి కారకులైన హంతకులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కడప నగరంలోని ప్రభుత్వ బీసీ సంక్షేమ కళాశాల వసతి గృహం వద్ద ఆర్ఎస్‌వైఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు, నాయకులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

కడప వైఎస్సార్ సర్కిల్: డిసెంబర్ 4న సామాజిక హక్కులు, ఆర్థిక, భూ సమస్యలు తదితర 21 డిమాండ్ల పరిష్కారం కోసం ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు భూపోరాట సాధన కమిటీ జిల్లా కన్వీనర్ బి.నారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆర్థిక, భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నగరంలోని జ్యోతిరావు పూలే సర్కిల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అయన్ సుబ్బమ్మ, బీసీ మహాసభ జిల్లా నాయకులు అవ్వారు మల్లికార్జున, బీఎస్పీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద మౌనదీక్ష

కడప ఎడ్యుకేషన్: ప్రభుత్వం జీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం కడప నగరంలోని మోచంపేటలోని గాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఈ మేరకు ఆయన విగ్రహానికి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం గాంధీ విగ్రహం దగ్గర ప్లకార్డులతో మౌనదీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల మురళి, జిల్లా గౌరవాధ్యక్షుడు రావుల శ్రీనివాసులు, జిల్లా గౌరవ సలహాదారు క్రిష్ణపర్‌జాన్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల కార్యాలయంలో..

కడప ఎడ్యుకేషన్: నీతి,నిజాయితీలకు మారుపేరు మహాత్మాగాంధీ అని పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తినాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగమునిరెడ్డిలు అన్నారు. సోమవారం కడప పెన్షనర్ల సంఘం కార్యాలయంలో గాంధీజయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి నాగేష్, సంఘ కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

జీపీఎస్‌ను తెరపైకి తేవడం అన్యాయం

కడప ఎడ్యుకేషన్: ఉద్యోగ, ఉపాధ్యాయులను నిలువునా దోపిడీ చేసేందుకు ప్రభుత్వం జీపీఎస్‌ను తెరపైకి తెచ్చిందని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్. సాయిశ్రీనివాస్, హెచ్. తిమన్నలు పేర్కొన్నారు. సోమవారం కడపలోని వీవీఆర్ ఎస్టీయూ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు చేసే విధంగా వ్యవహరించి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడారు. రాష్ట్ర నాయకులు బాలగంగిరెడ్డి, దాదాపీర్, ఇలియాష్‌బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి బాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాష, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డిలతో పాటు రెండు జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

– ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

కడప కార్పొరేషన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాల క్యాలెండర్ ద్వారా ప్రతి గడపకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా అన్నారు. సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా 28/2 వ డివిజన్ మండి బజార్ సచివాలయం-2 లోని శారదా నిలయం స్కూల్ వీధిలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కంట కాంతమ్మ అనే మహిళ తనకు వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ రైతు భరోసా, వైఎస్ఆర్ పింఛన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ సున్నా వడ్డీ, జగనన్న ఇంటి స్థలం ద్వారా రూ. 10,91,707 లబ్ధి చేకూరిందని ఆనందం వ్యక్తం చేసింది.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

మున్సిపల్ కార్పోరేషన్ సాధారణ నిధుల నుండి రూ. 33 లక్షల అంచనా వ్యయంతో మండి బజార్ సమీపంలోని సాధు చెంగన్న వీధికి సీసీ రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం అంజద్‌బాషా భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, 28వ డివిజన్ కార్పొరేటర్ అరీపుల్లా బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు ఏ. బాలక్రిష్ణారెడ్డి, పవర్ అల్తాఫ్, పత్తిరాజేశ్వరి, టీపీ వెంకట సుబ్బమ్మ, బండి మరియలు, ఉమా, స్వర్ణ పాల్గొన్నారు.

కోర్టు ఆవరణంలో స్వచ్ఛభారత్

కడప అర్బన్: జిల్లా న్యాయసేవాధికారసంస్థ ఆధ్వర్యంలో కడపలోని జిల్లా కోర్టు ఆవరణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జి. శ్రీదేవి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి ఎం. ప్రదీప్‌కుమార్‌ల స్వీయ పర్యవేక్షణలో సోమవారం 'స్వచ్ఛతా హీ సేవా ప్రచారం' ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోర్టు ఆవరణంను శుభ్రపరిచారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. దీనబాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రసూన, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి భార్గవి, ఎక్సైజ్ కోర్టు జడ్జి హేమ స్రవంతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి. వెంకట కృష్ణ, కడప బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వి రాఘవరెడ్డి, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగుల యూనియన్ ప్రెసిడెంట్ భాస్కర్, కోర్టు మేనేజర్ గణపతి, సూపరింటెండెంట్‌లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



కోర్టు ఆవరణంలో పరిశుభ్రం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, న్యాయమూర్తులు

ఆసుపత్రిలో పింఛన్ పంపిణీ

వీరపునాయునిపల్లె: గాంధీ జయంతి సెలవు దినం . అయినా పులివెందుల పట్టణంలోని డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంకిరెడ్డి రామలక్షుమ్మకు మండలంలోని గంగిరెడ్డిపల్లెకు చెందిన వలంటీర్ నర్రెడ్డి శివపార్వతి ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు.

ఆసుపత్రిలో పింఛన్ అందించే సమయంలో రామలక్షుమ్మ ముఖంలో చిరునవ్వు చూడడం ఎంతో సంతృప్తినిచ్చిందని.. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వలంటీర్ కృతజ్ఞతలు తెలిపారు.

లక్కీ డిప్‌లో విజేతల ఎంపిక

మైదుకూరు : మైదుకూరు ఆర్టీసీ డిపో వారు నిర్వహించిన లక్కీ డీప్‌లో విజేతలను సోమవారం మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ఎంపిక చేశారు. మైదుకూరు డిపో బస్సుల్లో కడప–పోరుమామిళ్ల, మైదుకూరు – గిద్దలూరు రూట్లలో ప్రయాణించే వారి కోసం ఆర్టీసీ అధికారులు లక్కీ డీప్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు ప్రయాణించిన వారి టికెట్ల నుంచి విజేతలను మున్సిపల్ చైర్మన్ ఎంపిక చేశారు. కడప–పోరుమామిళ్ల సర్వీస్‌కు సంబంధించి ఎన్.లోకాంక్ష, ఎం.మేరి, జే.సుబ్రహ్మణ్యం విజేతలుగా నిలిచారు. మైదుకూరు – గిద్దలూరు సర్వీసులకు సంబంధించి ఎం.సలీం, పి.అనురాధ, జి.సుబ్రహ్మణ్యం విజేతలుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరికి మల్లికార్జున, ఉత్తమ రెడ్డి బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కె.శ్రీనివాసరావు, ఎస్టీఐ మంజుల, ఉద్యోగుల యూనియన్ నాయకులు శివారెడ్డి, వీఎస్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

గొడుగుల ఉత్సవం

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): మైలవరం మండలంలోని వేపరాల గ్రామంలో గొడుగుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల క్రితం అమ్మవారి జ్యోతుల ఉత్సవాన్ని గ్రామ ప్రజలు నిర్వహించారు. సోమవారం 3 రోజులు కావడంతో గొడుగుల ఉత్సవాన్ని జరిపారు.

